NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

సోమవారం 21-10-2024





## అబ్దుల్ కలాం నేషనల్ ప్రతిభ అవార్డును అందుకున్న మూఢమంచు మల్లికార్జున రావు



పెద్ద దోర్నాల  నీలగిరి వార్త అక్టోబర్ 20.

మండల కేంద్రమైన పెద్ద దోర్నాలోని శ్రీ హర్ష, ఇండియన్ హైస్కూల్ డైరెక్టర్ మూఢమంచు మల్లికార్జున రావుకు అబ్దుల్ కలాం నేషనల్ ప్రతిభ అవార్డును. నేషనల్ టీచర్స్ డే సందర్భంగా అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని,ఆదివారం నాగార్జున యూనివ ర్సిటీలో జరిగిన కార్యక్రమంలో అబ్దుల్ కలాం నేషనల్ ప్రతిభ అవార్డును, మూఢమంచు. మల్లికార్జున రావు , అందుకున్నారు. ఈ సందర్భంగా మూఢమంచు. మల్లికార్జున రావు ను పాఠ శాల ఉపాధ్యాయులు, సిబ్బంది, బంధుమిత్రులు అభినందించారు అని ఎం. మల్లికార్జున రావు తెలిపారు.

## అక్రమంగా దాచిన బాణా సచాలు స్వాధీనం



పెద్ద దోర్నాల  నీలగిరి వార్త అక్టోబర్ 20.

మండల కేంద్రమైన పెద్దదోర్నాలోని నట సెంటర్ సమీపంలో ఉన్న ఒక ఫ్యాన్సీ స్టాప్ లో అక్రమముగా దాచి ఉంచిన బాణా సంచాలను పెద్ద దోర్నాల ఎస్సై వి. మహేష్ స్వాధీనం చేసుకున్నారు.కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎవరైనా అనుమతులు లేకుండా దీపావళి సామాన్లు,బాణసంచాలు, చిచ్చుబుట్లు,తదితర సామాగ్రి దీపావళి వస్తువులు, ఇండ్లలో గాని, గోడౌన్ లో గాని దాసుకున్నట్లయితే, వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు., ప్రభుత్వం ఇచ్చిన నిబంధనలను పాటిస్తూ, అనుమతులు తీసుకొని, దీపావళి సామాగ్రిని దుకాణాలు ఏర్పాటు చేసుకొని అమ్ముకోవాలని ఎస్ ఐ. వి. మహేష్ లిపారు.

## అహ్మాద్ గూడ డబుల్ బెడ్రూమ్ 30వ బ్లాక్ నూతన కార్యవర్గం





దమ్మాయిగూడ నీలగిరి వార్త ప్రతినిధి జంగిలి శివకుమార్

అహ్మాద్ గుడలోని డబుల్ బెడ్రూమ్ 30వ బ్లాక్ నివాసితులు నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈరోజు జరిగిన సమావేశంలో సభ్యులందరూ కలిసి 30వ బ్లాక్ అధ్యక్షుడిగా అనోక్ కుమార్ నేతృత్వంలో కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ సభ్యులుగా ఉపాధ్యక్షుడి గా ప్రవీణ్ , ట్రెజరర్ జంగిలి శివకుమార్, సలహాదారులుగా జి.సుదర్శన్, శ్రీనివాస్, కార్యదర్శిగా రాజు రాథోడ్, సంయుక్త కార్యదర్శులుగా బి. సుదర్శన్, కె. సంతోషి, ఆర్గనైజింగ్ సెక్రటరీ భరత్, శివ, భాస్కర్, కార్యనిర్వాహక సభ్యులుగా కె.రాహుల్, ఎల్.డేవిడ్, పి.సుశీలను ఎన్నుకున్నారు.

## సభ్యత్వ నమోదుపై సమీక్ష సమావేశం



హయత్ నగర్ నీలగిరి వార్త (అక్టోబర్20):

బీజేపీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన వస్తుందని హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ అన్నారు. ఆదివారం నాడు డివిజన్ లోని వారి నివాసంలో డివిజన్ కు చెందిన బీజేపీ పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ సభ్యత్వ నమోదుపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కేవలం 45 రోజుల్లోనే 9 కోట్లకు పైగా సభ్యత్వాలతో ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య పార్టీల్లో ఒకటిగా బీజేపీ ఎదిగిందని. దీనికి ప్రధాన కారణం. గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సుపరిపాలన. అందుకే బీజేపీకి ప్రజలు మూడు పర్యాయాలుగా అధికారం ఇచ్చి, ఆదరిస్తున్నారని తెలిపారు. వీటన్నింటికీ మూలం సైనికుల్లాంటి కార్యకర్తలన్నారు. కావున హయత్ నగర్ డివిజన్ బీజేపీ పార్టీ శ్రేణులు కూడా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వేగవంతం పెంచాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, డివిజన్ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప, డివిజన్ ప్రధాన కార్యదర్శులు సంఘీ అశోక్,గోవింద చారి,ఇతర సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కాలనీలు, విలీన గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత






### ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలి

### అర్హులైన ప్రతి కుటుంబానికి వరద సహాయం అందిస్తాం

### 16వ డివిజన్ లో అభివృద్ధి నులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 20:

నగరంలో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలు, విలీనమైన గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత కల్పిస్తూ చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఆదివారం 16వ డివిజన్ శ్రీరామ్ నగర్ రోడ్డు నంబర్ 13లో టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు ఒక కోటి 95 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలు, విలీన ప్రాంత గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు ప్రాధాన్యత కల్పించి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తున్నామని మంత్రి అన్నారు. ఖాళీ స్థలాల్లో నీరు నిలవడం కారణంగా కాలనీ వాసులు దోమలు, చెత్తతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా యజమానులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని, సంబంధిత భూ యజమానులు స్పందించని పక్షంలో నోటీసులు జారీ చేయాలని మంత్రి మున్సిపల్ కమీషనర్‌ను ఆదేశించారు. మనల్ని నమ్ముకున్న ప్రజలకు న్యాయం చేసే దిశగా అధికారులు, ప్రజా ప్రతినిధులు పని చేయాల్సి ఉంటుందని, వరదల కారణంగా ముంపు గురైన ఇండ్లకు ఇప్పటి వరకు కొంత మందికి పరిహారం అందలేదని దరఖాస్తులు వచ్చాయని, నిజంగా పేదలు ఉండి ముంపుకు గురై ఉంటే సర్వే నిర్వహించి పరిహార సహాయం అందజేస్తామని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఎగ్గొట్టిన రైతు బంధు సొమ్మును తాము మొన్న చెల్లించామని, అధికారంలో ఉన్నప్పుడు రైతుల సంక్షేమాన్ని విస్మరించి నేడు మొసలి కన్నీరు కారుస్తూ వాళ్ళు ధర్నా చేయడం హాస్యాస్పదమని అన్నారు. ప్రభుత్వ వ్యవస్థలను భ్రష్టు పట్టించారని, రుణ మాఫీ ఎక్కడా గతంలో చేయలేదని, ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ రైతులకు రుణమాఫీ చేస్తున్నామని అన్నారు. దీపావళి నుంచి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది రైతులకు దాదాపు 50 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని అన్నారు. గతంలో ప్రభుత్వాలు రైతులను పట్టించుకోలేదని, రైతు సంక్షేమం కోసం ఒక రూపాయి ఎక్కడా ఖర్చు చేయలేదని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, పేదలు సంతోషంగా ఇందిరమ్మ ఇండ్లలో ఉండేలా చూస్తామని, కాలనీలలో నూతనంగా చేపట్టే సిసి రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులు పక్కాగా నిర్మించాలని, మనం కోట్ల రూపాయల ఖర్చు పెట్టి చేసే పనులు ప్రజలకు శాశ్వతంగా, సౌకర్యవంతంగా ఉండాలని మంత్రి అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ ఆదివారం శంకుస్థాపన చేసిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను రెండు కోట్ల నిధులతో చేపడుతున్నామని, దీనికి వర్క్ ఆర్డర్ అందించామని, రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని అన్నారు. 16వ డివిజన్ లో దాదాపు 1500 కుటుంబాలకు వరద పరిహారం అందించామని, పెండింగ్ లో ఉన్న మిగిలిన కుటుంబాలకు వారం రోజులలో అందిస్తామని, జాబితాలో పేర్లు లేని కుటుంబాల కోసం సర్వే నిర్వహిస్తున్నా మని, వరదల కారణంగా నష్టపోయిన ప్రతి కుటుంబానికి సహాయం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఆర్డీఓ జి. గణేష్, 16వ డివిజన్ కార్పొరేటర్ మేడారపు వేంకటేశ్వర్లు, నగర పాలక సంస్థ కార్పొరేటర్ లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ పార్టీ కానిస్టేబుల్ సుభాని మృతదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు



సీ.ఐ.ప్రభాకర్ రావు, ఎస్ఐ.మహేష్



పెద్ద దోర్నాల  నీలగిరి వార్త అక్టోబర్ 20.

పెద్ద దోర్నాల మండలం, చిన్న గుడిపాడు గ్రామానికి చెందిన దూదేకుల వలి, భార్య నాగుల మీరమ్మ లా కుమారుడు దూదేకుల సుభాని స్పెషల్ పార్టీ కానిస్టేబుల్ గా ఉద్యోగం చేస్తున్నాడు. అయితే స్వగ్రామమైన చిన్న గుడిపాడు గ్రామం. తన సొంత గ్రామం చిన్న గుడిపాడు నుండి డ్యూటీ కి మోటార్ సైకిల్ పైన వెళుతుండగా చీమకుర్తి మండలం రెడ్డి నగర్ వద్ద లారీ బైకును ఢీకొన్నది, ఢీకొన్న బైకు పై ప్రయాణిస్తున్న స్పెషల్ పార్టీ కానిస్టేబుల్ దూదేకుల.సుభాని అక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని స్వగ్రామైన పెద్దదోర్నాల మండలం, చిన్న గుడిపాడు గ్రామానికి పోలీస్ సిబ్బందితీసుకొని వచ్చి ఆదివారం ప్రభుత్వ లాంచనతో అంత్యక్రియలు ఎర్రగొండపాలెం సిఐ ప్రభాకర్ రావు, దోర్నాల ఎస్ఐ.వి. మహేష్ ఒంగోలు పో లీస్ సిబ్బందితో గౌరవంతనము నిర్వహించి, తుపాకులతో పైకి కాల్పులు జరిపి గౌరవ వందనం నిర్వహించారు. అంత్యక్రి యలు నిర్వహించారు. మృతుని భార్య రసూల్ బి, కుమార్తె, నాగుల మీరమ్మ, తండ్రి వలి,లను సీఐ ప్రభాకర్ రావు, ఎస్సై వి మహేష్ లు, ఒంగోలు స్పెషల్ పార్టీ పోలీసులు ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పద్మశాలి దసరా మేళా

### హాజరైన టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్






ఎల్బీనగర్ నీలగిరి వార్త (అక్టోబర్20):

పద్మశాలి సంఘం ఎల్బీనగర్ సర్కిల్ ఆధ్వర్యంలో ఆదివారం ఆటోనగర్ లోని హరిణ వనస్థలి అనన్య ఏకో టూరిజం పార్కులో నిర్వహించిన "పద్మశాలి దసరా మేళా" కార్యక్రమానికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కీ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మధుయాష్కీ ని సంఘం ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ.. గీతా,నేత తదితర బడుగు బలహీన వర్గాల ప్రజలందరూ ఏకమైనప్పుడే రాజ్యాధికారం సాధ్యమన్నారు. రాజ్యాధికారం సాధన ద్వారానే బడుగు వర్గాల అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. స్వాతంత్ర సమరయోధుడు,నిజాం సర్కార్ కు ఎదురొడ్డిన కొండా లక్ష్మణ్ బాపూజీ. తెలంగాణ ఉద్యమంలో ఎంతో కీలక పాత్ర పోషించారన్నారు. తెలంగాణ వాణిని, ప్రజల ఆకాంక్షలను మన్మోహన్ సింగ్, సోనియాగాంధీ లాంటి ఢిల్లీ పెద్దలకు వివరించి ఒప్పించిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని పేర్కొన్నారు. వ్యక్తి గతంగా నాకు కూడా ఎంతో ఆత్మీయుడని, ఆయన తన రాజకీయ జీవితానికి ఆదర్శమని మధుయాష్కీ పేర్కొన్నారు. అంత గొప్ప వ్యక్తి.. ఎదుటివారి పట్ల చాలా మర్యాదగా, గౌరవంగా మాట్లాడే వారన్నారు. టీఆర్ఎస్ పార్టీ పుట్టినప్పుడు కనీసం గూడు కూడా లేదు అని.. తన ఇంటినే పార్టీ కార్యాలయంగా తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమానికి ఆయన ఇంటిని ఇచ్చాడన్న అక్కసుతో.. అప్పటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఆయన ఇంటిని కూల్చివేసిందని గుర్తు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ మరణిస్తే.. కిరణ్ కుమార్ రెడ్డి హాయంలో ఆయన అంతిమయాత్ర నిర్వహించుకునేందుకు కూడా సరైన సహకారం అందించలేదన్నారు. కేవలం బల హీనవర్గాల చెందినవాడన్న కారణం తోటే.. ఆయన సమాధికి స్థలం కేటాయింపు, ఘాట్ ఏర్పాటు చేయలేదని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజల కోసం నిలబడ్డ బలహీన వర్గాల ప్రజలకు ఇప్పటికీ సరైన న్యాయం దక్కటం లేదన్నారు. కేవలం అగ్రవర్ణాల వారికే వారు చనిపోతే ఎకరాల కొద్ది స్థలం ఇచ్చి గుర్తింపు ఇస్తున్నారని, బలహీన వర్గాల నేతలకు మాత్రం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయంగా ఎదిగేందుకు బలహీనవర్గాలలో ఐక్యమత్యం ముఖ్యమని వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ గుండు సుధా రాణి,మాజీ ఎమ్మెల్యే, మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ , సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, పద్మశాలి సంఘం ఎల్బీనగర్ సర్కిల్ అధ్యక్షుడు ఉన్న గణేష్ నేత,దసరా మహిళా చైర్మన్ కౌకుట్ల రవితేజ, సంఘం ప్రధాన కార్యదర్శి గడ్డం లక్ష్మీనారాయణ, ప్రతినిధులు నారని రవీందర్, జిల్లా జగన్నాథం, దోర్నాల చంద్రమౌళి , చిట్టిప్రోలు శ్రీనివాస్, సంఘం రమేష్ చేరుపల్లి ప్రభాకర్, కొండ బత్తుల శ్రీనివాస్ , కర్నాటి శ్రీనివాస్, కస్తూరి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# తక్షణమే రైతు భరోసా కింద రూ. 15000 ఇవ్వాలి

### ముదిగొండ బస్టాండ్ సెంటర్లో బి ఆర్ ఎస్ ఆందోళన



**ముదిగొండ నీలగిరి వార్త అక్టోబర్ 20.**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానంలో భాగంగా రైతుకు ఇస్తానన్న ఎకరానికి 15 వేల రూపాయలు రైతు భరోసా పథకం కింద తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆదివారం సాయంత్రం ముదిగొండ బస్టాండ్ సెంటర్లో బీఆర్ఎస్ ఆందోళన కార్యక్రమం చేపట్టింది ఈ సందర్భంగా కార్యకర్తలు నినాదాలు చేశారు రైతు భరోసా పథకం తో పాటు రైతు రుణమాఫీ ని కూడా తక్షణమే అమలు చేయాలన్నారు

ఈ సందర్భంగా మాజీ రైతుబంధు మండల కన్వీనర్ పోట్ల వెంకట ప్రసాద్ మాట్లాడుతూ రైతు భరోసా ను సబ్ కమిటీ నివేదిక పేరుతో వాయిదా వేయడం సరైనది కాదన్నారు ఇంకా లక్షలాది మంది రైతులకు రుణమాఫీ కాలేదని తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి. కార్యదర్శి గడ్డం వెంకట్ మాజీ ఎంపీపీ సామిని హరిప్రసాద్ నాయకులు బంకా మల్లయ్య పచ్చ సీతారామయ్య చెరుకుపల్లి బిక్షం మూల శ్రీను నాగార్జున శంకర్ షేక్ లాల్ సాహెబ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వైకల్యానికి ఎం జి ఎఫ్ ద్వారా చేయూత

### చేయూతనిచ్చి ఆదుకున్న మున్సిపల్ వైస్ చైర్మన్ సంపత్ రెడ్డి.



**నీలగిరి వార్త, హుజూర్ నగర్**
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని మూడో వార్డులో ఒకే కుటుంబంలో తండ్రి,కొడుకులు ఇద్దరు బ్రెయిన్ స్ట్రోక్ తో ఒకరు, పక్షవాతంతో మరొకరు బాధ పడుతున్న కణితి నాగాచారి,లక్ష్మణా చారి ల విషయం ఎం జి ఎఫ్ నరేష్ కి తెలియచేసి సహాయం చేయవలసిందిగా హుజూర్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ సంపత్ రెడ్డి కోరారు.ఆపదలో ఉన్న వారికి ఎం జి ఎఫ్ పెన్షను స్కీమ్ ద్వారా ప్రతి నెల 3,000 రూపాయలు చేయూత నిచ్చారు మున్సిపల్ వైస్ చైర్మన్ సంపత్ రెడ్డి.ఎం జి ఎఫ్ వారి బ్రాంచ్ మేనేజర్ నరేష్‌కి వారి పరిస్థితి తెలియజేయగానే తక్షణమే వివరాలు తీసుకొని వారి కి పెన్షన్ స్కీమ్ అందేలా చూసినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు కోతి సంపత్ రెడ్డి. ఈ స్కీమ్ ద్వారా ఒక సంవత్సరానికి బాధితులకి ప్రతి నెల 6వ,తేదీన 3,000 రూపాయల చొప్పున సంవత్సరానికి 36,000 రూపాయలు ఆపదలో ఉన్న కుటుంబానికి అందేలా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ బ్రాంచ్ మేనేజర్ నరేష్ తో పాటు వార్డు ప్రజలు గంజి శివ,నంద్యాల వెంకటరెడ్డి, గంగర బోయిన రాధిక,వి ఎస్ ఎన్ చార్యులు తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ క్లబ్ ను ఫ్యామిలీ క్లబ్‌గా మారుస్తా ....క్లబ్‌లో రాజకీయాలకు తావులేదు

### ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి డబల్ షటిల్ టోర్నమెంట్ ప్రారంభించిన మాజీ మంత్రి రాం రెడ్డి దామోదర్ రెడ్డి



**నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-**
సూర్యాపేట పబ్లిక్ క్లబ్ లో ఎస్ఎస్ స్పోర్ట్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి షటిల్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీమంత్రి వర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసనికి దోహదపడతాయని పబ్లిక్ క్లబ్ ను ఫ్యామిలీ క్లబ్ గా మార్చి అభివృద్ధికి సహకరిస్తానని, పబ్లిక్ క్లబ్ లో ఎలాంటి రాజకీయాలకు తావు లేదని క్లబ్బును ఆదర్శంగా తీసుకునేలా అభివృద్ధికి సహకరిస్తానని తెలియజేశారు. సూర్యాపేట లో క్రీడా మైదానాలు నిర్మాణం చేస్తామని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం లో రాజకీయాలకు తావు లేదని, అర్హులైన అందరికి సంక్షేమ పథకాలు అందజేస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, పూర్వ పబ్లిక్ క్లబ్ కార్యదర్శి నూకల సుదర్శన్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్, పబ్లిక్ క్లబ్ ఈసీ సభ్యులు పోలేబొయిన నర్సయ్య యాదవ్, గవ్వా కృష్ణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ ఆలీ,నాయకులు వీరన్న నాయక్, పోలగాని బాలు గౌడ్, చిలుముల సునీల్ రెడ్డి, కుందమల్ల శేఖరచ నాగుల వాసు, ఆలేటి మాణిక్యం, ఎస్ ఎస్ స్పోర్ట్స్ నిర్వాహకులు ఫరీద్, రామ్మోహన్ చారి, లక్ష్మణ్, శంకర్, లక్ష్మినారాయణ, శివాజి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# పిలిస్తే పలుకుతాం... 24 గంటలూ అందుబాటులోనే ఉంటాం

### ఖమ్మం, పాలేరు రెండూ కార్యాలయాలు ఎల్లవేళలా తెరిచే ఉంటాయ్
### బాధితులు ఏ క్షణమైనా తలుపుతటొచ్చు
### పాలేరు ప్రజల సంక్షేమం, అభివృద్ధి పొంగులేటి బాధ్యత
### కేబీఆర్ నగర్ పర్యటనలో దయాకర్ రెడ్డి



**ఖమ్మం నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 20:**
పాలేరు నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం 24గంటలూ తాము అందుబాటులోనే ఉంటామని... ఏ క్షణం వారు పిలిచినా పలుకుతామని ఖమ్మం, పాలేరులోని రెండు క్యాంపు కార్యాలయాలు ఎల్లవేళలా తెరిచే ఉంటాయని బాధితులు ఏ క్షణమైనా తలుపుతటొచ్చని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. పలు రకాల సమస్యలతో బాధపడుతూ నిత్యం ఎంతోమంది బాధితులు పొంగులేటి కార్యాలయ తలుపుతడుతున్నారని... వెంటనే న్యాయపరమైన సమస్యలన్నింటికీ తక్షణమే పరిష్కారం చూపించి పంపిస్తున్నామని దయాకర్ రెడ్డి తెలిపారు. వరదలు వచ్చినప్పుడు ఇబ్బందులకు గురైన ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా గ్రామపంచాయతీ పరిధిలోని కేబీఆర్ నగర్ రెండు, మూడు కాలనీల్లో దయాకర్ రెడ్డి ఆదివారం పర్యటించారు. ప్రస్తుతం వారి స్థితిగతులను పరిశీలించారు. కాలనీలో వేయాల్సిన రోడ్లు, డ్రైనేజీ తదితర వివరాలను స్థానిక నేతలను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే వాటిని మంత్రి పొంగులేటి చొరవతో నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలేరు మంత్రి పొంగులేటి సొంతిల్లని కంటికి రెప్పలా కాపాడుకుంటారని హామీ ఇచ్చారు. నియోజకవర్గం మొత్తాన్ని అభివృద్ధి, సంక్షేమ పథంలో కొత్త పుంతలు తొక్కించాలనే ధ్యేయంతో మంత్రి పొంగులేటి ముందుకు సాగుతున్నారని వివరించారు. నియోజకవర్గంలోని ప్రతీ కాలనీకి రోడ్లు, డ్రైనేజీ ఏర్పాటు చేయిస్తారని తెలిపారు. ఇక్కడి ప్రజల సంక్షేమ బాధ్యత ఆయనదేనని ఎవరూ కూడా అధైర్యపడ్సాన అవసరం లేదని పేర్కొన్నారు. అనంతరం డీఎస్సీ ద్వారా ఉద్యోగం పొందిన ఓ ఉపాధ్యాయురాని సన్మానించారు. పలు ప్రాంతాల్లో జరిగిన వివాహ వేడుకలు, ఇతర శుభకార్యాక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధరావత్ రామ్మూర్తి నాయక్, అజ్మీరా అశోక్ నాయక్, బాణోతు కిషోర్ నాయక్, బాణోతు దివ్య, బాణోతు హరి, ధరావత్ నారాయణ, బాణోతు సాయి, గుగులోత్ శ్యామ్ తదితరులు ఉన్నారు.

# కొత్త ప్రభుత్వంపై కోటి ఆశలు

### నూతన రెవెన్యూ చట్టం రాష్ట్ర ప్రజలకు వరం
### గత ధరణి పూర్తిగా ఆశాస్త్రీయం
### ధరణితో రాష్ట్రంలోని 50లక్షల మంది భూబాధితులే
### విఆర్ ఓల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు





**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, అక్టోబర్ 20:**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా తీసుకొస్తున్న 'నూతన రెవెన్యూ చట్టం భూమాత.. తోనే రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా 70లక్షల మంది రైతులకు న్యాయం జరుగుతుందనీ, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలతోనే పూర్వ వీఆర్వోలకు సముచిత స్థానం దక్కుతుందని తెలంగాణ' గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ పాలనలో రైతులు, వీఆర్వోలు అరిగోస పడ్డారని ఆయన గుర్తు చేశారు. ప్రధానంగా 'గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా ఆశాస్త్రీయంగా తీసుకొచ్చిన మాయదారి ధరణి పోర్టల్ తో రాష్ట్రంలోని 50లక్షల మంది రైతులు బాదితులుగా మారిపోయారనీ, బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ముఖ్యంగా దశాబ్దాలుగా గ్రామస్థాయిలో సుమారు 64 రకాల విధులను నిర్వర్తించి ప్రభుత్వ ప్రతినిధులుగా గౌరవంగా బతికిన వీఆర్వోల వ్యవస్థను నాటి సీఎం కేసీఆర్ అహంకార దోరణితో వీఆర్వోల వ్యవస్థను రద్దుచేయడమే కాకుండా రాష్ట్రంలోని 5,139 మంది ఏఆర్వోలకు ఉద్యోగ భద్రతలేక తీవ్ర మానసిక వేదనతో 178 మంది వీఆర్వోలు బలవన్మరణాలు, మానసిక రుగ్మతలతో చనిపోయారనీ, ఇవన్నీ గత ప్రభుత్వం తీసుకున్న వీఆర్వోల వ్యవస్థ రద్దు ఫలితమేనని' ఆయన అన్నారు. "వీఆర్వో వ్యవస్థ రద్దు చట్టం, 2020" ప్రకారం వీఆర్వోలను జూనియర్ అసిస్టెంట్ తత్సమాన పోస్టుల్లో నియమించాల్సి ఉండగా, కొన్ని ప్రభుత్వ శాఖలలో శాంక్షన్లు పోస్టులు లేక జూనియర్ అసిస్టెంట్ కంటే తక్కువైన "తోటమాలి/వార్డ్ ఆఫీసర్/ రికార్డ్ అసిస్టెంట్ /స్టోర్ కీపర్/కంప్యూటర్ ఆపరేటర్/హాస్టల్ వర్కర్/లైబ్రేరియన్/డ్రైవర్లు / వంట మనిషి/కామటి / స్వీపర్" వంటి పోస్టుల్లో నియమించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ లో 'గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థ, వీఆర్వోల పాత్ర అనే అంశంపై రాష్ట్ర స్థాయి వర్క్ షాపు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన రెవెన్యూ చట్టం భూ మాత తోనే రాష్ట్రంలోని రైతులకు, సమాన్య ప్రజలతో పాటు పూర్త వీఆర్వోలకు సముచిత స్థానం కలుగుతుందన్నారు. అందుకే కొత్త ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజలు కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో తీసుకొచ్చిన ధరణి పోర్టల్ వల్ల పార్ట్ బీ తో 18లక్షల మంది రైతులు బాధితులుగా మారిపోయారనీ, కాస్తు కాలం తొలగించడంతో మరో 9లక్షల మంది రైతులు బాధితులుగా మారిపోయారనీ, మొత్తం మీద రాష్ట్రంలోని సుమారు 70లక్షల మంది రైతుల్లో ఏకంగా 50లక్షల మంది రైతులు: బాధితులుగా మారిపోయారని గరికె ఉపేంద్ర రావు విమర్శించారు.

**కొత్త ప్రభుత్వంపై కోటి ఆశలు...**
రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా తీసుకొస్తున్న భూమాత చట్టంతో గ్రామ స్థాయిలో భూ సమస్యలు పరిష్కరించుకునేలా వెసులుబాటు కల్పించడానికి వీలుగా చట్టం రూపొందించడం గొప్ప వరమని గరికె ఉపేంద్ర రావు అన్నారు. మండల, డివిజన్, జిల్లా స్థాయిలో రెవెన్యూ కోర్టులు ఏర్పాటు చేసేలా రూపకల్పన చేయడం శుభ పరిణామమని అన్నారు. సమస్త రైతుల భూముల పరిరక్షణ, ప్రభుత్వ భూముల పరిరక్షణ, కట్టుదిట్టమైన చర్యలకు భూమాత చట్టంతోనే సాధ్యమని స్పష్టం చేశారు. గ్రామ స్థాయిలోనే రెవెన్యూ పరమైన విధులు నిర్వర్తించడానికి ఒక అధికారిని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు హర్షించదగిన విషయమన్నారు. ప్రతీ 2వేల జనాభాకు ఒక సహాయకుడు, 10,954 రెవెన్యూ గ్రామాలుగా, సుమారు 16వేల క్లస్టర్లలో ప్రతీ క్లస్టర్కు ఒక ఉద్యోగిని నియమించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంలోని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల సారధ్యంలో తీసుకొస్తున్న భూమాత చట్టం రెవెన్యూ వ్యవస్థలోనే ఒక సంచలన నిర్ణయమనీ, ఈ చట్టం కోసం యావత్ రాష్ట్ర ప్రజలు వేయి కండ్లతో ఎదురు చూస్తున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ పాలన తీరుతో రాష్ట్రంలో చనిపోయిన 178 మంది వీఆర్వోల కుటుంబాల్లో వెలుగులు నింపినకాంగ్రెస్‌సర్కారుమేలుమరువమనిగరికె ఉపేంద్రరావు అన్నారు.

**వీఆర్వోల పాలిట శాపంలా మారిన గత బీఆర్ఎస్ పాలన..**
గత బీఆర్ఎస్ పదేండ్ల పాలన పూర్తిగా రైతులు, వీఆర్వోల పాలిట ఓ పీడ కలలా, శాపంలా మారిపోయిందని గరికి ఉపేంద్ర రావు అన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో నాడు ఉన్న 5,139 మంది వీఆర్వోలను జీఓఎంఎస్ నెంబర్ 29 ద్వారా 19 సెప్టెంబర్ 2020 ద్వారా వీఆర్వో వ్యవస్థను రద్దు చేసి రెండేండ్ల పాటు వీఆర్వోలకు ఎలాంటి జాబ్ చార్ట్ లేకుండా పెట్టిదాకీరికి, మానసిక వేధనకు గురిచేసిన కేసీఆర్ ప్రభుత్వం రైతులు, వీఆర్వోల ఉసురు తగిలి మట్టి కొట్టుకు పోయిందన్నారు. జీఓఎంఎస్ నెంబర్ 121 తేదీ 23 జులై 2022న రీడిప్లాయిమెంట్ చేస్తూ అర్ధరాత్రి వేళ కలెక్టర్ కార్యాలయాల్లో లాటరీ పద్ధతిన వీఆర్వోలను అందరినీ అమానవీయంగా, నిర్దాక్షిణ్యంగా ఉద్యోగుల హక్కులు విస్మరించి వివిధ అటానమస్ బాడీల్లోకి నెట్టివేసి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. ఫలితంగా జూనియర్ అసిస్టెంట్ కంటే తక్కువైన "తోటమాలి/ వార్డ్ ఆఫీసర్/ రికార్డ్ అసిస్టెంట్ /స్టోర్ కీపర్/కంప్యూటర్ ఆపరేటర్/హాస్టల్ వర్కర్/లైబ్రేరియన్/డ్రైవర్లు / వంట మనిషి/ కామటి / స్వీపర్" వంటి పోస్టుల్లో నియమించారని గరిక ఉపేంద్రరావు ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్వో వ్యవస్థ రద్దు ఫలితంగా పీ ప్రొటెక్షన్, సర్వీస్ ప్రొటెక్షన్ కోల్పోయారని అన్నారు. గ్రామ స్థాయిలో ప్రభుత్వ భూములు, ఆస్తుల పరిరక్షకులుగా, సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపిక, ఎన్నికల విదులు, ప్రొటోకాల్, ప్రొటోకాల్, ప్రకృతి విపత్తుల సమయంలో శాస్త్రీయమైన అంచనాలు రూపొందించడంలో కీలక పాత్ర పోషించే వీఆర్వో వ్యవస్థ రద్దు చేయడంతో పాటు వారికి సంబంధంలేని శాఖలో విధులు నిర్వర్తించాల్సి రావడంతో పాటు ఆయా పని ప్రదేశాల్లో అనేక రకాల వివక్షలకు గురయ్యారని గరికి ఉపేంద్రరావు అన్నారు. వీఆర్వోలను లంచగొండులుగా, అవినీతి పరులుగా కేసీఆర్ ప్రభుత్వం చిత్రీకరించి మానసిక హింసకు గురిచేసిందన్నారు. ఫలితంగానే రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో 178 మంది వీఆర్వోలు ఆకాల మరణం చెందరనీ, అయినా వారికి కారుణ్య నియామకాలు కూడా ఇవ్వలేదన్నారు. కొత్తగూడెం జిల్లాలో 17 మంది వీఆర్వోలను జీసీసీలో విధులు కేటాయించడంతో వారు పెట్రోల్ పంప్ ఆపరేటర్లుగా, రేషన్ డీలర్లుగా బతుకీడుస్తున్నారని గుర్తు చేశారు. ఇలాంటి ఎన్నో సమస్యల పరిష్కారానికి భూమాత చట్టం సమూలంగా మార్గం చూపనుందనీ, పల్లెల్లో మళ్లీ మంచి వాతావరణం నెలకొనే వీలుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో, సున్నం రామరావు, ప్రసాద్ వి రామారావు జిల్లా నాయకులు స్వామి దాసు నాగేంద్రబాబు ఎస్ కె సుభాని లక్ష్మీ నర్సు కృష్ణ ఎలమంద వరలక్ష్మి విజయలక్ష్మి వెంకటరమణ మేడికొండ బాలయ్య బండ కృష్ణయ్య చర్ల శ్రీనివాసరావు తదితల్లి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మతం పేరుతో చిచ్చు పెడుతున్న బీజేపీ



### సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 20:**
భారత దేశంలో మూడవ సారి బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మతల మధ్య చిచ్చు పెట్టి మతోన్మాదం పెరిగి దేశ అంతా అల్లకల్లోలం అవుతుంది అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆరోపించారు. రాపర్తి నగర్ వద్ద సిపిఎం పార్టీ 58వ పార్టీ శాఖ మహాసభలో ఆయన మాట్లాడారు ఆర్ఎస్ఎస్ సిద్ధాంతము ప్రకారము మతాలు మధ్య రాజకీయ చిచ్చు పెట్టి దేశంలో అశాంతి వుండే విధంగా ఆర్ ఎస్ ఎస్ ప్రయత్నం చేస్తుంది అని ఆరోపించారు. బీజేపీ , %=ూా% ఈ రెండు కవలు పిల్లలు అని, ఆర్ఎస్ఎస్ ఆదేశాలు మేరకు మైనార్టీలపై దాడులు చేస్తున్నారు అని ఆరోపించారు. బిజెపి దేశంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదం విపరీతంగా పెరిగింది అని ఆందోళన వ్యక్తం చేశారు. మనిషి ఏమి తినాలో, ఏ బట్టలు వేసుకోవాలో బిజెపి నేతలు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది అన్నారు. హిందువులు పేరుతో మత రాజకీయాలు చేస్తూ హిందువులపై అదనపు ఆర్థిక భారాలు మోపడం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రతి ఎన్నికల సమయంలో భావోద్వేగాలను రెచ్చగొట్టే పనిలో బిజెపి నేతలు వున్నారు అని విమర్శించారు. ఒక పక్క నూతన ఆర్థిక విధానాలతో దేశంలో సంక్షోభం ఏర్పడింది అని, మరోవైపు ప్రజలు ఉద్యమాల్లోకి రాకుండా మతాన్ని ముందుకు తెచ్చి దేశ ప్రజలతో బిజెపి నేతలు ఆటలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. రాబోయే కాలంలో బీజేపీ కి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను మరింతగా తీసుకుని వెళ్ళాలని కోరారు. ఈ సమావేశంలో ప్రముఖ లాయర్ గంగాధర్, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్, నాయకులు జె వెంకన్న బాబు, రవీంద్ర, బి ముత్తయ్య, డి వీరబాబు, బీబీ, నాగేశ్వరరావు, హుస్సేన్, షఫీ, కోయ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లెక్కి రాస్తారోకోలు ధర్నాలు చేయడం సిగ్గుమాలిన చర్య

### కాంగ్రెస్ పార్టీ మండలనాయకులు మండవ చంద్రయ్య

**మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: అక్టోబర్ 20**



మునగాల:మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండలనాయకులు మండవ చంద్రయ్య మాట్లాడుతూ, బి.ఆర్.ఎస్. పార్టీ రైతుల గురించి కపట నాటకాలతో గడిచిన 10 సంవత్సరాల కాలంలో ప్రజలకు, రైతులకు,నిరుద్యోగులకు, మహిళలకు, బీసీలకు, ఎస్సీ,ఎస్టీ మైనార్టీలకు, అనేక బోగస్ మాటలు చెప్పి అధికారం కాలం గడిపి మోసం చేసిన కెసిఆర్ ప్రభుత్వం బి.ఆర్.ఎస్. పార్టీ ఈరోజు రోడ్లెక్కి రాస్తారోకోలు ధర్నాలు చేయడం అంటే సిగ్గుమాలిన చర్య అని వారన్నారు, ఆనాడు యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీమతి సోనియా గాంధీ, మిగులు బడ్జెట్ తో రాష్ట్రాన్ని ఇస్తే అధికారంలోకి రావడానికి ముందుఅడ్డగోలిగా అనేక వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేసిన పార్టీ బి.ఆర్.ఎస్.ప్రభుత్వం, కేవలం లక్ష రూపాయల రుణమాఫీకి నాలుగు సంవత్సరాలు కాలం గడిపి ఎన్నికల దృష్టిలో పెట్టుకొని రుణమాఫీ చేసిన పార్టీ బి.ఆర్.ఎస్. దళితులకు దళిత బంధు మోసం బీసీలకు బీసీల బంధు మోసం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల మోసం నిరుద్యోగులకు మోసం విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ మోసం ఉద్యోగస్తులకు కనీసం1 వ తారీకు జీతాలు ఇవ్వకుండా మోసం అనేక మోసాలకు పాల్పడిన ప్రభుత్వం బి.ఆర్.ఎస్. కనీసం 10 నెలలు కాలేదు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి అప్పుడే రోడ్లెక్కి ధర్నాలు రాస్తారోకోలు చేయడం,అధికారం లేక ఆందోళన పడుతున్న బి.ఆర్.ఎస్. పార్టీ దీనిని మునగాల మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాను, అని మునగాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులుమండవ చంద్రయ్య, ఓ ప్రకటనలో కోరారు, ఈ కార్యక్రమంలో పనస పెద్ద శీను, మండవ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రావలసిన రైతుబంధు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వాల్సిందే

**మునగాల మండల కేంద్రంలో రైతుల తో నిర్వహించిన ధర్నాకు హాజరైన బి.ఆర్.ఎస్. పార్టీ జిల్లాఅధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్**





మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: అక్టోబర్ 20

మునగాల: మండల కేంద్రంలోవానాకాలం రైతుబంధు ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్, సీనియర్ నాయకులు సుంకరజయ్ కుమార్,మునగాల మండలం కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు, వానాకాలంలో రైతులకు రావాల్సిన రైతుబంధు నిధులు ఇప్పటివరకు విడుదల కాకపోవడంతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రైతులు తీవ్ర నిరాశకు గురయ్యారు. రైతుల ఆర్థిక భద్రత కోసం ప్రభుత్వం ప్రాధాన్యతగా వ్యవహరించాల్సిన సమయంలో, ఈ నిర్లక్ష్యంపై నేడు రైతులు మునగాల మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్.పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిం చారు, రైతులు నష్టపోకుండా తక్షణమే రైతుబంధు నిధులను విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,వానాకాలం సాగు సీజన్ మొదల నుండి అకౌంట్లో డబ్బులు వేస్తామని రైతులు నమ్మించి, మాయమాటలతో వానాకాలం సీజన్ అయిపోయేంత వరకు కాలయాపన చేస్తూ నిన్న వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ఈవానాకాలం సీజన్ కు రైతుబంధులేదని చావు కబురు చల్లగా చెప్పారు, వానాకాలం సీజన్ అయిపోయినా కూడా నిధుల విడుదలలో జాప్యం జరగటంవలన,రైతులు అవసరమైన పెట్టుబడులను సమకూర్చుకోలేకపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు కూలీలకు చెల్లింపులు చేయడం, ఎరువులు, విత్తనాలు వంటి కీలక పరికరాలను కొనుగోలు చేయడం వంటి అవసరాలు నిలిచిపోయాయని, తక్షణమే ప్రభుత్వం స్పందించకపోతే, ఉద్యమ పార్టీ అయినటువంటి బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన ఉండి రైతాంగ ఉద్యమాలు మరింత ఉధృతం చేసి ఈ యొక్క ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చే వరకు రాష్ట్ర మొత్తం ఇంకా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు, బి.ఆర్.ఎస్. ప్రభుత్వం 9 సంవత్సరాల కాలంలో 11 విడుదలగా కరోనా కష్ట కాలంలో కూడా రైతుబంధు ఇచ్చిన ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని కొనియాడారు, రైతుల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని వెంటనే రైతుబంధు నిధులు విడుదల చేయాలని, లేదంటే రైతులు పోరాటాన్ని మరింత ఉధృతం చేయడమే కాకుండా, రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమ నిర్ణయం తీసుకుంటారని వారు హెచ్చరించారు.ఈకార్యక్రమంలో జిల్లాగ్రంథాలయ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మునగాల మండల పార్టీ అధ్యక్షులు తొగరు రమేష్, సింగల్ విండో చైర్మన్లు కందిబండ సత్యనారాయణ, వల్లపురెడ్డి రామిరెడ్డి,పార్టీ ప్రధానకార్యదర్శి ఎలక వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి, కోల ఆంజనేయులు, వివిధ హోదాలో ఉన్నటువంటి సీనియర్ నాయకులు రైతులు తదితరులు ధర్నాలో పాల్గొన్నారు.

## బంగారు మైసమ్మ తల్లి దేవాలయంలో పూజలు

**బంగారు మైసమ్మ తల్లి ఆశిస్సులు ప్రజలందరిపై ఉండాలి**

**ఆలయ పునరుద్ధరణ కోసం దాతలు ముందుకు రావాలి**

**మనీ మాణిక్యమైన దేవతగా బంగారు మైసమ్మ తల్లి**

**బంగారు మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు**

**అమ్మవారికి వడిబియ్యం**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని ముత్యాలమ్మ వీధిలోని బంగారు మైసమ్మ తల్లి కి ప్రత్యేక పూజలు ఆదివారం పున్న శ్రీనివాసులు సరస్వతి, శ్రీకాంత్ ,రమేష్, ను నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరించి నైవేద్యం సమర్పించారు. అనంతరం భక్తులు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలు వడి బియ్యాన్ని పోశారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ అనేక వందల సంవత్సరాల నుండి అమ్మవారు స్వయంభుగా వెలిసిందని అమ్మవారి దేవాలయ నిర్మాణానికి అంకురార్పణ జరిగి సంవత్సరం కాలం గడిచిందని మరో సంవత్సరంలో అమ్మవారికి ప్రత్యేకమైన ఆలయాన్ని నిర్మిస్తామని అందుకు భక్తులు దాతలు ముందుకు రావాలని కోరారు .ఈ కార్యక్రమంలో బంగారు మైసమ్మ దేవస్థానం నిర్వాహకులు వనం జగదీశ్వర్ సుజాత పండగ పూజ నిర్వహించిన వారు ,పున్న శ్రీనివాసులు ధర్మపత్ని సరస్వతి, పున్న శ్రీకాంత్ ,పున్న రమేష్, పున్న రాజు, బిక్షపతి, పరంధాములు, సురేష్, ఈశ్వరయ్య ,వేణు,వనం కుటుంబ సభ్యులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.



# అచీవర్స్ అకాడమీ ప్రథమ వార్షికోత్సవం

**ఉజ్వల భవిష్యత్తుకు కోచింగ్ సెంటర్లు దోహదం చేస్తాయి**

**2023 - 24 లోనే సీట్లు సాధించే దిశగా అచీవర్స్ అకాడమీ**

**నేటి నుండి స్టార్ట్ టైం కోచింగ్ ప్రారంభం**

**4,5,8, తరగతులకు షార్ట్ టైం కోచింగ్**

**ప్రతిభావంతులైన విద్యార్థులను అందిస్తున్న అచీవర్స్ అకాడమీ**

**దేవరకొండ లాంటి ప్రాంతంలో నిర్వహించడం శుభసూచకం**

**అచీవర్స్ అకాడమీ ఫౌండర్ మౌనికనుఅభినందించిన ముఖ్య అతిథులు**

**మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించిన ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహాన్**









దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ లోని అచీవర్స్ అకాడమీ ప్రథమ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఫౌండర్ చైర్మన్ డైరెక్టర్ సిరందాసు మౌనిక అధ్యక్షతన జరగగా. ఈ సందర్భంగా ఆమె అధ్యక్ష ఉపన్యాసం చేస్తూ 2023 మే నెలలో తనతోపాటు మరో ఇద్దరు ఉపాధ్యాయులతో వచ్చిన ఆలోచన అచీవర్స్ అకాడమీ ఏర్పాటుకు అంకురార్పణ జరిగిందని తెలిపారు. గత సంవత్సరం తమ అచీవర్స్ అకాడమీ నుండి నవోదయ సైనిక్ స్కూల్ లాంటి జాతీయస్థాయి పాఠశాలలలో విద్యార్థులు ప్రతిభ కనబరిచి సీట్లు సాధించారని పేద బీసీ విద్యార్థులు తమ వద్ద శిక్షణ పొంది ఓపెన్ కేటగిరీలో సీట్లు సాధించడం తనకు ఎంతో సంతోషంగా ఉందని, అందుకు తల్లిదండ్రుల ప్రోత్సహం పట్టణ ప్రముఖుల సహకారంతో ముందుకు నడిపిస్తానని తనపై నమ్మకంతో అకాడమీకి విద్యార్థులను పంపించిన ప్రతి ఒక్క తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ముఖ్యఅతిథిగా దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ సీనియర్ మేనేజర్ ఎస్ రాము చౌహాన్ హాజరై మాట్లాడుతూ నేటి సమాజంలో విద్య ప్రాముఖ్యత పెరిగిందని తల్లిదండ్రులు సైతం ఇనిస్ట్యూట్ ల ద్వారా కోచింగ్ లను ఇప్పిస్తూ జాతీయ స్థాయి ఉత్తమ పాఠశాలలో సీట్లు సాధించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుంటున్నారని తెలిపారు. ఈ ప్రాంతానికి ఇది మంచి శుభసూచకం అని తెలిపారు.ఉపాధ్యాయులు పాఠశాలలో కోచింగ్ సెంటర్లలో ఎంత నేర్పిన తల్లిదండ్రులు విద్యార్థులకు తిరిగి మరో ఉపాధ్యాయుడు కావలసినటువంటి అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని క్రమశిక్షణ లేని విద్య వృధా అవుతుందని తెలిపారు. మౌనిక లాంటి మహిళలు ఇలాంటి ఇనిస్ట్యూట్లను ఏర్పాటు చేసి విద్యను అందించడం అభినందనీయం అని తెలిపారు. సీనియర్ న్యాయవాది దేవరకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గాజుల ఆంజనేయులు మాట్లాడుతూ ఒక సంవత్సర కాలంలోనే అత్యంత ప్రతిభ గల విద్యార్థులుగా తయారుచేసిన మౌనిక మరిన్ని విజయాలు సాధించాలని తెలిపారు.మంచి ఫ్యాకల్టీ తో పేద బీసీ విద్యార్థులకు ఇలాంటి ఇన్స్టిట్యూట్లో ఎంతో దోహదం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ మూడవ జయప్రకాశ్ నారాయణ, యువ న్యాయవాది, భక్త మార్కండేయ స్వామి దేవాలయం అధ్యక్షులు వనం జగదీశ్వర్, మేనేజ్మెంట్ జంపాల వరుణ్, లక్ష్మీకాంత్, ఉపాధ్యాయులు హరికుమార్, శేఖర్ సరిత అనిత హరిత,లు పాల్గొనగా గత సంవత్సరం సీట్లు సాధించిన విద్యార్థులకు తల్లిదండ్రులకు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అచీవర్స్ అకాడమీ భవిష్యత్తుకు పునాది

**పేద కుటుంబాల విద్యార్థులకు భరోసా**

**మెరికల్ లాంటి విద్యార్థులను తయారు చేస్తున్న అకాడమీ**

**మొదటి సంవత్సరంలోనే మంచి ఫలితాలు**

**ప్రతి ఇల్లు పాఠశాల కావాలి**

**తల్లిదండ్రులే మొదటి ఉపాధ్యాయులు కావాలి**

**అచీవర్స్ అకాడమీ ఫౌండర్ చైర్మన్ డైరెక్టర్ తిరందాసు మౌనికను అభినందించిన దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహాన్**









దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని అయ్యప్ప కాలనీలో ఏర్పాటుచేసిన అచీవర్స్ అకాడమీ ప్రారంభించి సంవత్సరం అయిన సందర్భంగా మంచి ఫలితాలు సాధించి ప్రథమ వార్షికోత్సవం జరుపుకోవడం శుభసూచకమని దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహాన్ అన్నారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని మరింత రెట్టింపు చేసిన అచీవర్స్అకాడమీ ఫౌండర్ చైర్మన్ డైరెక్టర్ తిరందాసు మౌనికను అభినందిస్తున్నానని దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహాన్ అన్నారు. అచీవర్స్ అకాడమీ మొదటి వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ

సమాజంలో డబ్బులు పెడితే ఏదైనా దొరుకుతుంది కానీ ఒక మంచి విద్యను అభ్యసించాలంటే మంచి అధ్యాపకులు ఉన్నత విలువలు గల యాజమాన్యం మంచి పాఠశాల వాతావరణము ఎంతైనా అవసరము ఉందని తెలిపారు.

నేటి సమాజములో మారుతున్న కాలానుగుణంగా మనం కూడా ముందుకు వెళ్లక పోతే సమాజంలో మనకు మనని ప్రతి ఒక్కరూ చిన్న చూపు చూస్తుంటారు. మారుతున్న కాలానుగుణంగా అధ్యాపకులు కూడా తమ యొక్క విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ దానిని విద్యార్థిని విద్యార్థులకు అందజేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉన్నది. దీనితోపాటు తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ఎలా చదువుతున్నారు ఏ అంశాలలో వెనుకబడి ఉన్నారు వారికి ఎలా అర్థమవుతుందో ఎలా చెప్తే అర్థమవుతుందో చెప్పాల్సిన బాధ్యత కూడా తల్లిదండ్రులపై ఉన్నది. ఒకప్పుడు మనము చదువుకున్నప్పుడు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం చాలా తక్కువగా ఉండేది ఏది నేర్చుకోవాలన్నా పుస్తకంలో ఉన్న అంశాలను మాత్రమే తెలుసుకునేవాళ్లం కానీ నేడు రోజురోజుకీ టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్నది దీనికి అనుగుణంగాన్ని పిల్లలు కూడా కొత్త కొత్త అంశాలను తెలుసుకోవటానికి అనేక సాధనాలను ఉపయోగిస్తున్నారు. టీవీలు ఫేస్బుక్లో వాట్సాప్ లో ఇలా ఒకటి కాదు రెండు కాదు అనేక టెక్నాలజీలు నేడు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి వాటిని ఎలా ఉపయోగించుకోవాలి అని తెలుసుకుంటూ విద్యార్థులు కూడా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది .విద్యార్థిని విద్యార్థులు తమ అమూల్యమైన సమయాన్ని ఎక్కువసేపు పాఠశాలలోనే గడుపుతూ ఉంటారు వారికి కావాల్సిన విషయ పరిజ్ఞానాన్ని అందించాల్సిన బాధ్యత పాఠశాల యాజమాన్యానికి ఎంతైనా ఉన్నది. అలాంటి మంచి వాతా వరణంలో అనుభవతులైన అధ్యాపకులతో మంచి విద్యను బోధిస్తుందా ఎచీవర్ష అకాడమీకి నా యొక్క కృతజ్ఞతలు. తెలియజేస్తున్నట్లు తెలిపారు.

పిల్లలకు చదువులో బేస్ అనేది చాలా ముఖ్యంవిద్యాబోధనతో పాటు క్రీడలలో కూడా మరియు ప్రాంతీయ జాతీయ పండుగ గురించి అదే విధంగా మన దేశానికి స్వాతంత్రం అందించిన ఎందరో మహానుభావుల గురించి వివిధ సాంస్కృతిక కార్యక్రమాల రూపంలో విద్యార్థులకు తెలియజేసిన బాధ్యత పాఠశాల యాజమాన్యంపై ఉన్నది. పరిసరాల పరిశుభ్రత ప్రకృతి వనం ప్రకృతి వనరులను కాపాడేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు వ్యక్తిగత పరిశుభ్రత ఇలా ఒకటి కాదు రెండు కాదు అనేక మంచి విషయాలను పిల్లలకు బోధిస్తున్న అకాడమీకి నా యొక్క కృతజ్ఞతలు. ముమ్ముందు కూడా ఎచివర్స్ అకాడమీ విద్యాభ్యాసంలో మాకు సాటి లేరని నిరూపించుకోవాలని ఎన్నో విజయాలు సాధించాలని మనసారా కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశం ఇచ్చిన యాజమాన్య సిబ్బందికి అదే విధంగా విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు , కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖులకు మరొకసారి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు .

## కాసరబాద్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం

**ప్రారంభించిన మాజీ మంత్రి, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి**





నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

స్వర్గీయ రాంరెడ్డి వరూధిని దేవి జ్ఞాపకార్థం లయన్స్ క్లబ్ ఐ హాస్పిటల్ సూర్యాపేట ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు తన సతీమణి స్వర్గీయ రాంరెడ్డి వరూధిని దేవి జ్ఞాపకార్థం సూర్యాపేట మండలం కాసరాబాద్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి సహకారంతో సూర్యాపేట నియోజకవర్గం లోని అనేక గ్రామాలలో కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. సూర్యాపేట లయన్స్ ఐ హాస్పిటల్ నందు ఆదునిక సాంకేతిక పరిజ్ఞానంతో కంటి శస్త్రచికిత్సలు ఉచితంగా నిర్వహిస్తారని, ప్రైవేటు ఆసుపత్రిలో యాబై వేల వరకు ఖర్చవుతుందని, కాబట్టి పేదలు ఉచిత ఆపరేషన్ సదుపాయం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గతంలో స్వర్గీయ మీలా సత్యనారాయణ చైర్మన్‌గా వున్న సమయంలో తాను శాసనసభ్యునిగా లయన్స్ ఐ హాస్పిటల్ నిర్వహించిన కార్యక్రమాలలో పాల్గొన్నట్లు తెలిపారు. లయన్స్ ఐ హాస్పిటల్ అభివృద్ధి కోసం ప్రభుత్వం నుండి సహాయం కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపుగా 500 మందికి కంటి పరిక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి కంటి అద్దాలు ఇవ్వడంతో పాటు సూర్యాపేట లయన్స్ ఐ హాస్పిటల్ నందు సోమవారం నుండి ఆపరేషన్ లు చేస్తామని లయన్స్ ఐ హాస్పిటల్ చైర్మన్ దోసపాటి గోపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, పార్టీ సూర్యాపేట మండల అధ్యక్షులు కోతి గోపాల్ రెడ్డి, లయన్స్ క్లబ్ చైర్మన్ మర్రి లక్ష్మారెడ్డి, కోశాధికారి చిలుముల శ్రీనివాస రెడ్డి, నంద్యాల నర్సింహ రెడ్డి, సురేష్ రెడ్డి, రవీందర్ రెడ్డి, అబ్దుల్ రహీం, చెంచల శ్రీనివాస్, నాగుల వాసు, ఆలేటి మాణిక్యం, పోలగాని సైదులు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజన్న సన్నిధిలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసుకొన్న అనంతరం కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేశారు వీరి వెంట ప్రోటో కాల్ ఏఈఓ జీ రమేష్ ఆలయ పర్యవేక్షకులు తిరుపతిరావు ప్రోటో కాల్ పర్యవేక్షకులు అశోక్ ప్రోటోకాల్ ఇంచార్జ్ ఎడ్ల శివ సాయి ఆలయ ఇన్స్పెక్టర్ రాజేందర్ టౌన్ సిఐ వీరప్రసాద్ ఉన్నారు.

## మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని మున్నూరు సంఘం ఆవరణలో తేదీ 3వ తేదీన పెద్దపల్లి జిల్లాలో జరిగే పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ నాయకులు ప్రజాప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా మద్ది చంద్రకాంత్ రెడ్డి స్వీకారం చేయడం జరిగింది






నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి సుందర్:

కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన కామారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించిన మద్ది చంద్రకాంత్ రెడ్డి గారి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు మాజీ మంత్రివర్యులు షబ్బీర్ అలీ, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ సురేష్ షట్కార్, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ చౌక్‌లో ధర్నా చేసిన బిఆర్ఎస్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణంలో రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్న రైతు భరోసాను ఇవ్వకుండా మోసానికి పాల్పడినందున కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ తీరు పట్ల బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ లో ధర్నా చేసిన బిఆర్ఎస్ నాయకులు ఈ ధర్నా కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు గోస్కుల రవి వేములవాడ పట్టణ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతి కుమార్ సెస్ చైర్మన్ దేవరాజు ఏఎంసి మాజీ చైర్మన్ గడ్డం హనుమాన్లు మాజీ వైస్ చైర్మన్ బాల్ రెడ్డి కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్ జోగిని శంకర్ నరాల శేఖర్ గోలి మహేష్ నాయకులు రామతీర్థపు రాజు కుమ్మరి శ్రీనివాస్ ఏశ తిరుపతి కమలాకర్ రెడ్డి వెంగళ శ్రీకాంత్ గౌడ్ పిట్టల వెంకటేష్ వాసల శ్రీనివాస్ నరాల దేవేందర్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## స్పెషల్ క్లాస్ పేరుతో విద్యార్థులను వేదిస్తున్న ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి బిఆర్ఎస్వి



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణంలో బిఆర్ఎస్వి నియోజకవర్గ నాయకులు పోతు అనిల్ కుమార్ మాట్లాడుతు పట్టణంలోనీ ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థులను స్పెషల్ క్లాస్ పేరుతో సాయంత్రం 7గంటల వరకు పాఠశాలలో ఉంచుతూ విద్యార్థులను మానసికంగా వేదిస్తున్నారుని వారి పాఠశాల పేరు కోసం విద్యార్థులను 7 గంటల దాక చదివిపిస్తూ విద్యా వొత్తిడికి లోను చేస్తూ మానసికంగా వేదిస్తున్నారుని సాయంత్రం 4.30 గంటల తర్వాత విద్యార్థులు పాఠశాలలో ఉంటే ఆ పాఠశాల ముందు ధర్నాలకు దిగుతాము అని మా దృష్టిలో వున్నా ఒక ప్రైవేట్ పాఠశాలపై కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని విద్యార్థలకు విద్యా మరియు మౌలిక సదుపాయల విషయంలో ప్రైవేట్ పాఠశాలు నిబంధనలు పాటించకపోతే ఆ పాఠశాల ముందు ధర్నాలు నిర్వహిస్తాంని మాట్లాడటం జరిగింది కార్యక్రమంలొ తుమ్మల దిలీప్ పర్వేజ్ సందీప్ శివ రఫీ ఉమర్ లు పాల్గొన్నారు.

# గ్రంథాలయ చైర్మన్ ప్రమాణస్వీకారం

- చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన చంద్రకాంత్ రెడ్డి
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డిలో గ్రంథాలయ చైర్మెన్ గా మద్ది చంద్ర కాంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం, ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహా దారులు మహమ్మద్ అలీ షబ్బీర్ , ఎంపి సురేష్ షట్కార్. ఏనుగు రవీందర్ రెడ్డి. తాహెర్ బిన్ హందాన్. మానాల మోహన్ రెడ్డి. రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్. డిసిసి అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం అనంతరం సభలో ప్రసంగిస్తూ..

మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్య కర్తకు గుర్తింపు ఉంటుంది. ఎన్ ఎస్ యు ఐ స్టూడెంట్ ఆర్గనైజేషన్ నుండి వచ్చిన మద్ది చంద్రకాంత్ రెడ్డి కి నేడు జిల్లా గ్రంథాలయ చైర్మెన్ గా పదవీ ఇచ్చాము. ప్రజలకైనా పార్టీ కార్యకర్తలకైనా కాంగ్రెస్ పార్టీ అంటే ఒక నమ్మకం. దోమకొండకు 100 పడకల ఆసుపత్రిని మంజూరు త్వరలో ముఖ్యమంత్రి తో ప్రారంభోత్సవం. కలిసి అభివృద్ధి చేద్దామంటే బిజెపి ఎంఎల్ఏ అడ్డు కుంటున్నాడు. కేటీఆర్, హరీష్ లు సోషల్ మీడియా వేదికగా ట్విట్టర్ లో ప్రభుత్వాన్ని దూషించడమే పనిగా పెట్టుకున్నారు.అకాల వర్షాలకు రైతులు సర్వస్వం కోల్పోయి నష్టాల ఊబిలో కురుకుపోయారు బిఆర్ఎస్ పార్టీ నష్టాలకు పట్టించుకోలే. కనీసం రైతులకు పరామర్శించలే, కానీ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు ఎకరాకు 10 వెలు ఇచ్చాము. హరీష్,కేసీఆర్ కేటీఆర్ రైతులకు ఒక్కరూపాయి ఇచ్చారా.. 7 లక్షల 80 వేల కోట్ల అప్పు చేశారు. రైతు భరోసా రాలేదని బిఆర్ఎస్ నాయకులు లొల్లి చేస్తున్నారు.అందరికీ రైతు భరోసా వస్తది. నిజమైన రైతులకు అందరికీ డబ్బులు చెల్లిస్తాము. మూసి నదిలో పరిసర ప్రాంతాలలో కేసీఆర్ కేటీఆర్ ఉండి చూడండి వారి బాధలు తెలుస్తాయి.ప్రతి నియోజక వర్గం కు 3500 చొప్పున మొదటి విడుతలో ఇండ్లు కట్టిస్తము.కొత్త రేషన్ కార్డులు ఇస్తాము.

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ %చీ%ప్రతి గ్రామ పంచాయతీల్లో గ్రంథాలయాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవాల్సిన అవసరం ఉంది. బిఆర్ఎస్ పార్టీకి పొద్దున లేస్తే కాంగ్రెస్ పార్టీని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారు.

బిఆర్ఎస్ పార్టీ 10 ఏళ్ల ప్రభుత్వ హయంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తే ఈ రోజు మేము ఏపని చేయాల్సి వచ్చేది కాదు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది, సోనియా గాంధీ ది. తెలంగాణలోని గ్రాడ్యుయేట్ లందరూ ఆలోచించాల్సిన అవసరం ఉంది. మనకు రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీకి ఓటు వేయాల్సిన అవసరం వచ్చింది. రాష్ట్రంలో మరో 4 లక్షల మందికి దీపావళి తర్వాత రుణ మాఫీ చేయాల్సి ఉంది. రైతు భరోసా విషయంలో పంట భూముల విషయంలో ప్రక్షాళన జరుగుతుంది కాబట్టి కొంత ఆలస్యం జరుగుతుంది. గడిచిన 10 ఏళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన లూటీని గ్రాడ్యుయేట్ లు గమనించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలి. రాష్ట్రాన్ని బిఆర్ఎస్ ఆర్థికంగా లూటీ చేసిన కాంగ్రెస్ పార్టీ ఒక్కో పథకాన్ని అమలు చేస్తూ ముందుకు వెళ్తుంది. సోషల్ మీడియా వేదికగా బిఆర్ఎస్ పార్టీ వైఫల్యాలను ఎండగట్టి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలి.

# తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విస్తరణ అధికారుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి భారీగా తరలివచ్చిన ఏఈవోలు సమస్యల సాధన కోసం రాష్ట్రస్థాయి అడ్ హాక్ కమిటీ ఏర్పాటు గ్రామస్థాయిలో వ్యవసాయ సహాయకుల సాధనే లక్ష్యంగా కార్యాచరణ ప్రకటన డిజిటల్ పంట సర్వే విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలని వినతి వ్యవసాయ శాఖలో ప్రస్తుతం పని చేస్తున్న 2600 మంది వ్యవసాయ విస్తరణ అధికారులలో 2100 మంది 2017, 2018 సంవత్సరాలలో నియమితులై తమ ఏడు సంవత్సరాల సర్వీసులు విజయవంతంగా పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఆదివారం రోజున షామీర్పేట్ మండలం తూముకుంట లో రాష్ట్ర వ్యాప్తంగా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి ఏఈవోలు భారీ సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గత 7 సంవత్సరాలలో తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ తరపున అమలు చేసిన వివిధ ప్రతిష్టాత్మక పథకాలను విజయవంతంగా అమలు చేసినట్టు వ్యవసాయ విస్తరణ అధికారులు చర్చించుకున్నారు. గత ఏడు సంవత్సరాల కాలంలో క్షేత్రస్థాయిలో ఎదురైన చేదు అనుభవాలను అలాగే కష్టనష్టాల గురించి చర్చించుకున్నారు రానున్న కాలంలో తమ సమస్యల సాధన కోసం పోరాటాన్ని ఉధృతం చేయాలని తీర్మానం చేసి రాష్ట్ర స్థాయిలో కార్యాచరణ కొరకు రాష్ట్రస్థాయి అడ్ హాక్ కమిటీని ఈ సందర్భంగా ఏఈఓ లు అందరు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ రాష్ట్ర స్థాయి అడ్ హాక్ కమిటీకి చైర్మన్ గా రాజ్ కుమార్ బాదావత్ కన్వీనర్లుగా పంజాల రాజు కల్లేపల్లి పరశురాం బందేల సుమన్ కళ్యాణిలతో పాటుగా 32 జిల్లాల నుంచి జిల్లా కమిటీ బాధ్యులు కో-కన్వీనర్లుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖలో విస్తరణ అధికారులు తీవ్రమైన నిరాశ నిస్పృహలతో పనిచేస్తున్నట్లుగా తెలిపారు. భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి సూచనల మేరకు భారతదేశంలో వ్యవసాయ విస్తరణ విజయవంతంగా ముందుకు వెళ్లాలంటే గ్రామస్థాయిలో ప్రతి 750 నుండి 1000 మందికి ఒకరి చొప్పున అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ఉండాలని కమిటీ సిఫార్సు చేసిందనీ, కానీ దీనికి విరుద్ధంగా తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్రంలో సుమారుగా 6 నుండి 8 గ్రామాలకు, 7000 నుండి 12,000 మంది రైతులకు ఒక్క ఏఈఓ మాత్రమే ఉన్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సుమారు 600 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి నిర్మించిన రైతు వేదికలు సరేనా యాజమాన్యం చేసే అటెండర్లు లేక అతికొద్ది కాలంలోనే శిథిలావస్థకు చేరుకోనున్నట్లు తెలిపారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం రైతు వేదికలలో సుమారు 5 లక్షల అలాగే నిరంతరం రైతు వేదికలలో ఈ సభలు సమావేశాలలో సభా స్థలం ఏర్పాటు చేయడం కుర్చీలు వేయడం సర్దడం మొదలు రైతు అధికారులు పరిశుభ్రంగా ఉంచడంలో ఏఈఓ లకు చేదోడు వాదోడుగా ఉండేందుకు అటెండర్లను నియమించకపోవడం వల్ల రైతు వేదికలలో సమావేశాలు నిర్వహించినపుడల్లా ఏఈవోలు తీవ్రమైన అసౌకర్యానికి గురవుతున్నట్లుగా పలుమార్లు వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్టుగా తెలిపారు. అలాగే గ్రామస్థాయిలో ఎలాంటి సహాయకులు లేకుండా ఎన్నో కష్టాలకోర్చి 8 నుండి 10 గ్రామాలలో సుమారు 49 రకాల విధులను నిర్వర్తిస్తూ తీవ్రమైన పనిభారాన్ని మోస్తున్నామని, ఇప్పటికైనా వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు ప్రతీ రైతు వేదికకు ఒక అటెండర్ ను నియమించడంతోపాటు భారత వ్యవసాయ మండలి సూచనల మేరకు ప్రతి గ్రామానికి ఒక గ్రామ వ్యవసాయ సహాయకులను నియమించి తెలంగాణలో వ్యవసాయ శాఖలో ఔట్సోర్సింగ్ ఏఈఓ లను ఉన్నతాధికారులు వేధించడం ఆపాలని ఈ సందర్భంగా ఉన్నతాధికారులను వేడుకున్నారు. డిజిటల్ క్రాప్ సర్వే విషయంలో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులతో శాంతియుత వాతావరణంలో చర్చలు జరిపి డిజిటల్ క్రాప్ సర్వేను తెలంగాణ రాష్ట్రంలో విజయవంతంగా చేపట్టుటలో సహకరించాలని కోరారు.

## రైతు వ్యతిరేకి కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

రైతులకు గడిచిన వర్షాకాలం రైతు బంధు డబ్బులు వేయమని నిన్న ప్రభుత్వం తరపున వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో రైతులను మోసం చేస్తున్న సందర్భంగా భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షులు యంకె ముజిబోద్దిన్ అదేశాల మేరకు పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది.

ఈ దిష్టిబొమ్మ దహన కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జాకంటి ప్రభాకర్ రెడ్డి, గట్టగోని గోపిగౌడ్, కుంబాల రవియాదవ్, కౌన్సిలర్లు గెరిగంటి లక్ష్మినారాయణ, నజీరోద్దీన్, కృష్ణాజిరావు, కాసర్ల స్వామి, బల్వంత్ రావు, భానుప్రసాద్, మల్లేష్ యాదవ్, సుమిత్రా ఆనంద్, రావుల గంగాధర్, దుబ్బాక ప్రసాద్, లద్దూరి కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## కేంద్రంలోని వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడి భోజన వసతి, ఇతర మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్న కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని షెడ్యూల్ తెగల బాలుర ఆశ్రమ పాఠశాల వసతి గృహాన్ని సందర్శించి వసతి గృహంలో సదుపాయాల సౌకర్యాలను పరిశీలించి జీ అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి.